# మెట్రో ఈవెనింగ్

Estd : 1998

2 PM

June 22,2026
Monday

Hyderabad

Vol:29, Issue:11


BREAKING EDITION

## జీవో 111 పరిధిపై

# రేవంత్ కొత్త ప్లాన్!



హైదరాబాద్ (మెట్రోన్యూస్): హైదరాబాద్ మహానగర శివార్లలోని పర్యావరణ పరిరక్షణ జోన్ అయిన జీవో 111 పరిధిలోని 84 గ్రామాలకు సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం అత్యంత కీలకమైన నిర్ణయం దిశగా అడుగులు వేస్తోంది. ఔటర్ రింగ్ రోడ్ పరిధిలోకి వచ్చే గ్రామాల్లో ఈ ఆంక్షలను పూర్తిగా ఎత్తివేయడం లేదా భారీగా సడలింపులు ఇచ్చే అంశంపై ఏర్పాటైన ఉన్నత స్థాయి నిపుణుల కమిటీ నివేదికలను ప్రభుత్వం సుదీర్ఘంగా పరిశీలిస్తోంది. దశాబ్దాలుగా అభివృద్ధికి దూరంగా ఉన్న ఈ ప్రాంతాల్లో గృహ,వాణిజ్య నిర్మాణాలకు వీలుగా కొత్త జోనింగ్ నిబంధనలను తీసుకురావాలనే ప్రతిపాదనలపై సచివాలయ వర్గాల్లో ముమ్మర చర్చలు సాగుతున్నాయి.చారిత్రాత్మక జంట జలాశయాలైన ఉస్మాన్ సాగర్, హిమాయత్ సాగర్ వరద మార్గాలకు, పర్యావరణానికి ఎలాంటి ముప్పు వాటిల్లకుండా బ్యాలెన్స్ పాటించడంపై ఈ వారంలో ఉన్నతాధికారులు కీలక సమీక్షలు నిర్వహించారు. జలాశయాల్లోకి మురుగునీరు చేరకుండా ప్రత్యామ్నాయ డ్రైనేజీ నెట్‌వర్క్ , అత్యాధునిక మురుగునీటి శుద్ధి ప్లాంట్ల ఏర్పాటుపై స్పష్టమైన రోడ్‌మ్యాప్ సిద్ధం చేస్తున్నారు. భవిష్యత్తులో ఈ 1.32 లక్షల ఎకరాల పరిధిలో కేవలం 10 శాతం విస్తీర్ణంలోనే గ్రీన్ బిల్డింగ్స్, లగ్జరీ విల్లా ప్రాజెక్టులకు అనుమతులిచ్చి, మిగిలిన 90 శాతం ల్యాండ్‌ను గ్రీన్ జోన్ లేదా కన్జర్వేషన్ జోన్‌గా ఉంచే వ్యూహంపై అంగీకారానికి వచ్చినట్లు తెలుస్తోంది.ప్రభుత్వ సానుకూల పరిణామాలతో పశ్చిమ హైదరాబాద్ పరిసర ప్రాంతాలైన చేవెళ్ల, శంకర్ పల్లి, మొయినాబాద్ బెల్ట్‌లో ల్యాండ్ లావాదేవీలు అకస్మాత్తుగా ఊపందుకున్నాయి. గడిచిన కొద్ది రోజులుగా ఇక్కడి రియల్ ఎస్టేట్ మార్కెట్ మందగించినట్లు కనిపించినా, జీవో సడలింపుల వార్తలతో ఇన్వెస్టర్లు, పెద్ద పెద్ద డెవలపర్లు మళ్లీ వెంచర్ల వైపు మొగ్గు చూపుతున్నారు. ముఖ్యంగా ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్, కోకాపేట ఐటీ కారిడార్‌కు అత్యంత సమీపంలో ఉండే వట్టినాగులపల్లి, ఖానాపూర్, జన్వాడ, అజీజ్‌నగర్ వంటి గ్రామాల్లో ఓపెన్ ప్లాట్లు, ఫామ్‌ల్యాండ్స్ కొనుగోలుకు దేశీయ, ఎన్నారై పెట్టుబడిదారులు ఆసక్తి చూపుతున్నారు. ఒకవైపు జీవో 111పై ప్రభుత్వ నిర్ణయం సానుకూలంగా వస్తున్నప్పటికీ, కొనుగోలుదారులు ఎంతో జాగ్రత్తగా వ్యవహరిస్తున్నారు. నగరంలో చెరువులు, ఎఫ్‌టీఎల్ పరిధిలోని ఆక్రమణలపై హైడ్రా' గట్టి నిఘా ఉంచడం, సీసీటీవీల ద్వారా లైవ్ మానిటరింగ్ చేస్తుండటంతో భూముల సరిహద్దుల విషయంలో స్పష్టత ఉన్న వెంచర్లకే మొగ్గు చూపుతున్నారు. రాబోయే రోజుల్లో ప్రభుత్వం అధికారికంగా జీవో సడలింపుల ఉత్తర్వులు జారీ చేస్తే గనుక, ఈ ప్రాంతం హైదరాబాద్‌లోనే అతిపెద్ద ప్రీమియం అండ్ ఎకో-ఫ్రెండ్లీ రియల్ ఎస్టేట్ హాట్‌స్పాట్‌గా మారడం ఖాయమని క్రెడాయ్ ప్రతినిధులు అంచనా వేస్తున్నారు.

## ఆయుధ సర్వీసులకు అమెరికా అంగీకారం

ఇంటర్నెట్ డెస్క్:భారత్-అమెరికా వ్యూహాత్మక భాగస్వామ్యంలో మరో కీలక ముందడుగు పడింది. భారత సైనిక సామర్థ్యాలను మరింత బలోపేతం చేసే రెండు రక్షణ ఒప్పందాలకు అమెరికా ఆమోదం తెలిపింది. మొత్తం 428.2 మిలియన్ డాలర్ల (దాదాపు రూ.3,700 కోట్లు) విలువైన ఈ ప్యాకేజీలు భారత ఆర్టిలరీ, వైమానిక దళాల నిర్వహణ సామర్థ్యాలను పెంచనున్నాయి. ఇండో-పసిఫిక్ ప్రాంతంలో భారత్ కీలక భాగస్వామి అని అమెరికా మరోసారి స్పష్టం చేసింది.అమెరికా రక్షణ భద్రతా సహకార సంస్థ (డీఎస్‌సీఏ) ఈ ప్రతిపాదనలను అక్కడి కాంగ్రెస్‌కు పంపించింది. ఇందులో కొత్త ఆయుధాల కొనుగోలు ప్రస్తావన లేదు. ఇప్పటికే భారత సైన్యంలో ఉన్న ఎం777ఏ2 అల్ట్రా లైట్ హొవిట్జర్లు, ఏహెచ్-64ఈ అపాచీ హెలికాప్టర్ల నిర్వహణ, విడిభాగాలు, సాంకేతిక సాయం, శిక్షణ వంటి అంశాలను మాత్రమే చేర్చారు. అత్యధికంగా 230 మిలియన్ డాలర్ల విలువైన ప్యాకేజీ ఎం777ఏ2 హొవిట్జర్ల కోసం కేటాయించారు.



## ప్రముఖ పర్యాటక కేంద్రంగా భువనగిరి కోట

హైదరాబాద్ (మెట్రో న్యూస్): భువనగిరి కోట పర్యాటక అభివృద్ధి మరియు రోప్ వే పనులను మంత్రి జూపల్లి, ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి లు నేడు పరిశీలించారు. స్థానిక భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి కలిసి కలిసి నేడు యాదాద్రి భువనగిరి జిల్లాలోని చారిత్రాత్మక భువనగిరి కోటను సందర్శించారు. భువనగిరి కి చేరుకున్న పర్యాటక శాఖ మంత్రి జూపల్లి,ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి స్థానిక ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డిలకు ప్రజాప్రతి నిధులు అధికారులు స్వాగతం పలికారు. పర్యాటకులకు ఎంతగానో ఉపయోగపడే భువనగిరి ఖిల్లా రోప్ వే పనుల ప్రగతిని వారు ప్రత్యేకంగా పరిశీలించారు. తెలంగాణ రాష్ట్ర పర్యాటక అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో కోట పరిసరాల్లో ప్రస్తుతం కొనసాగుతున్న వివిధ పర్యాటక రంగ అభివృద్ధి పనులను, మౌలిక వసతుల కల్పనను వారు నిశితంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఎంపీ చామల మాట్లాడుతూ భువనగిరి కోటను రాష్ట్రంలోనే ప్రముఖ పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని స్పష్టం చేశారు.

### కోర్టుకు హాజరు కాని అల్లు అర్జున్

## జులై 6కు విచారణ వాయిదా

హైదరాబాద్ (మెట్రో న్యూస్): హైదరాబాద్‌లో సంచలనం సృష్టించిన సంధ్యా థియేటర్ తొక్కిసలాట ఘటనకు సంబంధించిన కేసుపై నాంపల్లి కోర్టులో ఈరోజు (సోమవారం) విచారణ జరిగింది. ఈ కేసులో నిందితులుగా పేర్కొన్న పలువురు కోర్టు ముందు హాజరుకాగా, సినీ నటుడు అల్లు అర్జున్ వ్యక్తిగత కారణాలతో హాజరు కాలేకపోయారని ఆయన తరఫు న్యాయవాది కోర్టుకు తెలిపారు.అనంతరం ఈ కేసు విచారణను జులై 6వ తేదీకి న్యాయమూర్తి వాయిదా వేశారు. ఈ కేసులో అల్లు అర్జున్‌ను ఎ11 నిందితుడిగా పోలీసులు చేర్చిన విషయం తెలిసిందే. ఇవాళ వ్యక్తిగతంగా బన్నీ కోర్టు ముందు హాజరు కావాలని సమన్లు జారీ చేశారు. అయితే అల్లు అర్జున్ గైర్హాజరుకు గల కారణాలను న్యాయస్థానానికి ఆయన తరఫు న్యాయవాది వివరించారు.

### వాహనాలను తనిఖీ చేస్తుండగా

## దూసుకొచ్చిన లారీ..డీటీఓ మృతి



ద్రైవర్‌ను అదుపులోకి తీసుకున్న పోలీసులు

సమగ్ర విచారణకు ఆదేశించిన మంత్రి పొన్నం

జయశంకర్ భూపాలపల్లి (మెట్రోన్యూస్):జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో ఈ ఉదయం ఒక అత్యంత దారుణమైన రోడ్డు ప్రమాదం జరిగింది. ప్రభుత్వ విధుల్లో భాగంగా రోడ్డుపై వాహనాల తనిఖీలు నిర్వహిస్తున్న జిల్లా రవాణా శాఖ అధికారి బి. వెంకన్న (45) ను ఒక బొగ్గు టిప్పర్ లారీ అతివేగంగా వచ్చి ఢీకొట్టింది. ఈ ఘోర ప్రమాదంలో ఆయన అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు. ఈ షాకింగ్ ఘటన జిల్లా అధికార యంత్రాంగాన్ని తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేసింది.వివరాల్లోకి వెళితే... గణపురం మండలం చెల్పూర్ శివారులోని ప్రాంతీయ రవాణా శాఖ కార్యాలయం ఎదుట, ఆర్టీవో ఆఫీస్ సమీపంలో డీటీఓ వెంకన్న తన సిబ్బందితో కలిసి ఉదయం రెగ్యులర్ వాహనాల తనిఖీలు చేపట్టారు.
ఆ సమయంలో సింగరేణి ఓపెన్ కాస్ట్ గనుల నుండి బొగ్గు లోడ్‌తో పరకాల వైపు అతివేగంగా దూసుకొచ్చిన ఒక టిప్పర్ లారీ అదుపుతప్పి.. వెనుక నుంచి నేరుగా వెంకన్నపైకి దూసుకెళ్లింది.



## రక్షణ మంత్రి రాజ్‌నాథ్‌తో సీఎం రేవంత్ భేటీ

ఢిల్లీ: (మెట్రో న్యూస్): రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్‌తో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేడు ఢిల్లీలో భేటీ అయ్యారు.గాంధీ సరోవర్ ప్రాజెక్టుకు రక్షణ శాఖ భూములు బదలాయించినందుకు కేంద్ర మంత్రి రాజ్‌నాథ్ సింగ్‌కుని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు.రాష్ట్ర ప్రభుత్వ అత్యంత ప్రాధాన్య ప్రాజెక్టుల్లో ఒకటైన ఆదిలాబాద్ ఎయిర్‌పోర్ట్ అభివృద్ధికి సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం భూ సేకరణ, యుటిలిటీస్ బదలాయింపు వంటి అంశాల్లో పూర్తి సహకారం అందిస్తామని కేంద్ర మంత్రికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వివరించారు. దేశ సమగ్రత,రక్షణకు సంబంధించిన అంశమైనందున రాష్ట్ర ప్రభుత్వం తరఫున అన్ని విధాలా సహాయ సహకారాలు అందిస్తామని కేంద్ర మంత్రికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. ఆదిలాబాద్ లో రానున్న భారతీయ వాయు సేన ఎయిర్‌పోర్ట్ ను భారీగా విస్తరిస్తున్న నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం తరఫున అన్ని విధాలా సహకరిస్తామని ఆయన వెల్లడించారు. భారత వాయుసేన టెర్మినల్‌తో పాటు ప్రయాణికుల సౌకర్యార్థం నిర్మించనున్న పౌర విమానయాన శాఖకు చెందిన టెర్మినల్ బిల్డింగ్‌తో పాటుగా కార్గో, ఎంఆర్‌వోత హ్యాంగర్ సౌకర్యాలను పెద్ద ఎత్తున ఏర్పాటు చేసేలా సహకరించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కోరారు. ఇటీవల మధ్య ప్రాచ్య ఆసియాలో చోటుచేసుకున్న పరిణామాల నేపథ్యంలో ప్రపంచ ప్రసిద్ధిగాంచిన ఎయిర్‌లైన్స్ తమ హ్యాంగర్స్‌ను ఏర్పాటు చేసుకోవడానికి అత్యంత అనుకూలమైన ఆదిలాబాద్ ఎయిర్‌పోర్ట్‌ను ఆ దిశగా అభివృద్ధి చేయాలని ముఖ్యమంత్రి విజ్ఞప్తి చేశారు.

## నాడు ఆబ్కారి సౌమ్య

## నేడు రవాణా వెంకన్న

### అక్రమాలను అడ్డుకుంటే చంపేస్తున్నారు

హైదరాబాద్ (మెట్రో న్యూస్):అక్రమ రవాణాను అడ్డుకునే క్రమంలో అధికారులపై దాడులు జరుగుతున్నాయి. విధి నిర్వహణలో ప్రాణాలు సైతం వారు కోల్పోతున్నారు. ముఖ్యం గా ఇటు వంటి సంఘటనలు ఆబ్కారి, రవాణా శాఖలలో అధికంగా జరుగుతున్నాయి. నిగతంలో ఆదిలాబాద్ జిల్లాలో అక్రమ గంజాయి ని అడ్డుకునే ప్రయత్నం లో జరిగిన ఘటనలో సౌమ్య అనే హోమ్ గార్డ్ మృతిచెందింది. అక్రమ గంజాయి వ్యాపారులు, ఆమెపై దాడి చేయడంతో చికిత్స పొందుతూ మృతి చెందింది.నిరవాణా శాఖ లో కూడా ఇటువంటి ఘటన నేడు చోటు చేసుకుంది. అక్రమ రవాణా అడ్డుకునే క్రమంలో ఓ ఎమ్వీఐ మృత్యు వాత పడ్డారు.విధి నిర్వహణలో భాగంగా సోమవారం భూపాలపల్లి మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ వెంకన్న వాహనాలు తనిఖీ చేస్తున్నారు. ఆ సమయం లోనే అధిక లోడుతో వస్తున్న టిప్పర్ ను గ్రహించిన ఎమ్వీఐ వెంకన్న దాన్ని ఆపే ప్రయత్నం చేశారు. అధికలోడు ఉండడం తో రవాణా శాఖ పరంగా ఎదురయ్యే ఇబ్బందులు గమనించిన డ్రైవర్ టిప్పర్‌ను వెంకన్న పై ఊరికించారు. దాంతో వెంకన్న అక్కడి కక్కడే మృతి చెందాడు. చట్టాన్ని అమలు చేసే అబ్కారీ, రవాణా వ్యవస్థలకే సవాల్‌గా మారుతున్న ఘటనలు రాష్ట్రం లో ఈ మధ్య కాలంలో అనేకం జరుగుతున్నాయి. ఆబ్కారి,రవాణా శాఖ అధికారులపై జరుగుతున్న దాడులు ఆందోళన కలిగిస్తున్నాయి. ఓవర్‌లోడ్ వాహనాలు, పన్ను ఎగవేతలు, అక్రమ రవాణాపై చర్యలు తీసుకునేందుకు రోడ్లపైకి వస్తున్న ఆర్టీఓ అధికారులు, ఒక వైపు, మరో వైపు అక్రమ గంజాయి, మద్యం రవాణా ను అడ్డుకునేందుకు ఆబ్కారి అధికారులు రోడ్ల పైకి తనిఖీ లు చేస్తున్న నేపథ్యంలో కొన్నిచోట్ల దుండగులకు వారు లక్ష్యంగా మారుతున్నారు.

## చిరంజీవితో టీ బీజేపీ చీఫ్ భేటీ

హైదరాబాద్ (మెట్రో న్యూస్) : ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో వికాస్, విశ్వాస్,జన కల్యాణ్ లక్ష్యాలతో సాగుతున్న 12 సంవత్సరాల పాలన పూర్తి సందర్భంగా నిర్వహిస్తున్న విశేష్ జన సంపర్క్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా, తెలంగాణ బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్.రాంచందర్ రావు నేడు హైదరాబాద్‌లో సినీ ప్రముఖులు, పద్మ విభూషణ్ అవార్డు గ్రహీత చిరంజీవి తో భేటీ అయ్యారు సందర్భంగా ఎన్. రాంచందర్ రావు గత 12 సంవత్సరాలలో మోదీ ప్రభుత్వం సాధించిన ముఖ్య విజయాలు, మైలురాళ్లు మరియు దేశాన్ని ప్రగతిపథంలో తీసుకెళ్లిన పలు కీలక కార్యక్రమాలను వివరించే పుస్తకాన్ని చిరంజీవికి అందజేశారు.
ఈ కార్యక్రమంలో బీజేపీ తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వీరేందర్ గౌడ్ రాష్ట్ర కార్యదర్శులు భరత్ ప్రసాద్,శ్రీమతి బండారు విజయలక్ష్మిలు పాల్గొన్నారు.